
**A**

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

# తీపి పల్లకీ

**వసంతకుమార్ సూరిశెట్టి**



''ఇక్కడ హేమంత్ ఎవరు సార్?'' అన్న పోస్టుమేన్ పిలుపునకు కౌంటర్‌లో నించి 'నేనే' అన్నట్టుగా చెయ్యి ఊపాను.

''సార్, మీకు టెలిగ్రాం. ఇక్కడ సంతకం చేసి ఇవ్వండి'' అంటూ నా చేతికి టెలిగ్రాం ఇచ్చాడు పోస్టుమేన్.

సంతకం చేసి ఇచ్చి, ఆతృతగా టెలిగ్రాం చింపి చదివాను. ''ఫిమేల్ చైల్డ్. బోత్ సేఫ్. స్టార్ట్ ఇమ్మీడియట్లీ'' అన్న మేటర్ చదివిన వెంటనే గట్టిగా 'యాహూ' అని అరవాలని పించింది. కానీ ఆఫీసని నా సంతోషాన్ని అప్పటికి అణుచుకున్నాను.

పెళ్లి అయిన ఏడు సంవత్సరాలకి తండ్రినయినందుకు చెప్పలేనంత ఆనందంగా వుంది నాకు. వెంటనే తెలిసిన ట్రావెల్స్‌కి ఫోను చేసి రాత్రి మెయిల్‌కి అనకాపల్లి వెళ్లడానికి టిక్కెట్టు తెప్పించుకున్నాను.

ట్రైన్ చాలా రద్దీగా వున్నా చలికాలం అవడం వల్ల ఏసీ ఫస్టుక్లాసు ఖాళీగా వుండడంతో టిక్కెట్టు ఈజీగానే దొరికింది. సంగతి విని ఆఫీసులోని ఫ్రెండ్సంతా పార్టీ ఇవ్వాలని బలవంతం చేసారు. తప్పించుకునే దారి లేక ఆరోజు సాయంత్రం వారితో కలిసి బార్‌కి వెళ్లి తండ్రినయిన సందర్భంగా రెండు పెగ్గులు కొట్టి, అక్కడే వారితో భోజనం కూడా చేసేసాను. ఆ తర్వాత టైం తొమ్మిదిన్నర అవుతుండగా సెంట్రల్ స్టేషనుకి వచ్చేసాను.

హౌరా మెయిల్ ప్లాట్ ఫారం మీదికి అప్పటికే వచ్చేసింది. నా కంపార్టుమెంటు దగ్గరకి వెళ్లి అంటించిన లిస్టు ఒకసారి చదివాను.

నా కూపేలో నాతోపాటు ఒక బెర్తే బుక్కయి వుంది. మిగతా రెండూ ఖాళీగానే వున్నాయి.

బుక్కయిన బెర్తులో ఎవరున్నారా? అన్న క్యూరియాసిటీతో లిస్టు చూసాను.

లలిత కుమారి, వయసు 26, రాజమండ్రి అని రాసి వుంది.

ఒక్క క్షణం నా సంతోషానికి అవధులు లేకుండాపోయింది. గబగబా కంపార్టుమెంటులోకి ఎక్కి నా రూములోకి వెళ్లి సూట్‌కేసు, సామాన్లూ అన్ని చక్కగా సర్దేసి, నా బెర్తు పై కూర్చుని రాబోయే అమ్మాయి ఎలా ఉంటుందోనని ఊహించుకోసాగాను.

ట్రయిను బయలుదేరడానికి ఇంకా పది నిమిషాలు వుందనగా ఒక అద్భుతం జరిగింది. దేవలోకం నించి దిగివచ్చిన అప్సరస లాంటి ఓ అందాల రాశి నడుచుకుంటూ వచ్చి నా కంపార్టుమెంటులోకి ఎక్కింది.

నేను చూస్తుండగానే వచ్చి నా ముందు బెర్తుపై కూర్చుంది. నన్నోకంట గమనిస్తూ కూలీ దించి వెళ్లిన సామాన్లని సర్దుకోసాగింది. జరుగుతున్నది కలో నిజమో అర్థం కాని పరిస్థితిలో పడిపోయాను.

ఆమె మంచి పొడగరి. పొడవుకి తగ్గ మంచి పర్సనాలిటీ. ఎంత అందంగా వుందో చెప్పలేను. చూడ్డానికి నా రెండు కళ్లూ చాలలేదంటే నమ్మండి! సూట్‌కేసుని బెర్తు క్రిందకి త్రోయడం కోసం ఆమె వంగినప్పుడు బ్రాలేని ఆమె

జాకెట్టు లోనించి కనీకనిపించని ఆమె అందమైన వక్షద్వయం నాలో ఎన్నెన్నో ఆశల్ని రేకెత్తించాయి. ఆ రెండింటి నడుమ ఊపిరాడక సతమతమవుతున్న మంగళసూత్రాలు నేనే అయితే ఎంత బాగుణ్ణో అని అనిపించింది. కొంతమంది ఆడవాళ్లని చూస్తే చూడగానే చెయ్యెత్తి నమస్కరించాలన్నట్టుగా వుంటుంది. మరికొంత మందిని చూస్తే ఆమడ దూరం పారిపోవాలనిపిస్తుంది. ఇంకొంతమందిని చూస్తే మాత్రం ఒక్కసారైనా తనివి తీరా అనుభవించాలనిపిస్తుంది. ఈ మూడో రకానికి చెందిందే ఆమె!

బొడ్డు క్రిందగా ఆమె చీరకట్టిన పద్ధతికి నడుము ఎంతో సెక్సీగా కనిపించసాగింది. ఆ భాగం చూస్తుంటే ఎలాంటి మగాడైనా చిత్తవక మానడు. ఇంతటి అందాలరాశితో ఒంటరిగా అదీ ఏసీ కూపేలో రాత్రంతా ప్రయాణం అంటే నమ్మశక్యంగా అనిపించడం లేదు నాకు. ఈ అరుదైన అదృష్టాన్ని అస్సలు నమ్మలేకపోతున్నాను.

వచ్చిన వెంటనే మాట్లాడితే నన్ను చాలా తక్కువగా అంచనా వేస్తుందేమోనని భయపడి, నా ఉత్సాహాన్ని కొంచెం సేపు ఆపుకున్నాను. చేతిలో వున్న పుస్తకాన్ని తెరిచి చదువుతున్నట్టుగా నటించసాగాను. నా అందం మీద, మాటల చాతుర్యం మీద నాకు చాలా నమ్మకం! ఆఫీసులో చాలామంది అమ్మాయిలు నేనంటే పడి చస్తారు. ఎలాగైనా ఆమెని నా వశం చేసుకోవాలి అన్న ఆలోచనలు అంతకంతకీ ఎక్కువైపోతున్నా అవసరపడకూడదని నిగ్రహించుకోసాగాను.

అందమైన అమ్మాయి, ఒంటరిగా చేతికందే దూరంలో వుంటే పుస్తకం ఏం చదవగల్ను. నెమ్మదిగా పుస్తకం పైనించి ఓరకంటితో ఆమెనే చూడసాగాను. బెర్త్‌మీద కూర్చుని తెల్లపేపరు పై గబగబా ఏదో రాస్తోంది ఆమె. కొంచెం సేపు రాసిన తర్వాత ఆ కాగితాన్ని అందంగా మడిచి ఒక ఎర్రని కవరులో పెట్టింది. తర్వాత బ్యాగు తెరిచి అందులో నించి కొన్ని మాత్రల్ని తీసుకుని నోటిలో వేసుకుని మింగసాగింది. 'ఇంత అందమైన శరీరానికి ఏమై వుంటుందబ్బా' అంటూ ఆలోచించసాగాను.

ఆమె ఆలోచనల్లో వున్న నాకు అమాయకంగా వుండే మా ఆవిడ ముఖం దీనంగా కళ్ల ముందు కదలాడింది. ''తప్పు చేస్తున్నావ్'' అంటూ నా మనస్సాక్షి నన్ను తిట్టినట్టనిపించినా ఇంత అందమైన ఛాన్సుని వదులుకో దలచుకోలేదు. నెమ్మదిగా మళ్లీ ఓరకంటితో ఆమెవైపు చూసాను. తనతో తెచ్చుకున్న బెడ్‌ని నెమ్మదిగా బెర్త్ మీద పరవసాగింది.

'మేడం, మీరు చేసేది ఏమైనా బాగుందా? ఇంత అందమైన అబ్బాయిని కళ్ల ముందుంచుకుని ఒక్క మాట కూడా మాట్లాడక ట్రయిను బయలుదేరిన అరగంటకే నిద్రకుపక్రమించడం మీకేమయినా న్యాయంగా వుందా?' అని మనసులో తిట్టుకుంటూ నా వ్యతిరేకతని తెలియచేయడం కోసం పైకి లేచి బద్ధకం విరుచుకుని బెర్తు క్రింద నుంచి నా సూట్‌కేసుని బయటికి లాగి అవసరం లేకపోయినా తెరిచి దానిలో వున్న వస్తువుల్ని అటూ, ఇటూ సర్దేసాను. పెట్టె మూసేసి తాళం వేసి బెర్తు క్రిందకి తోసేసి ఆమె గమనిస్తుందా లేదా అని ఆమె వైపు చూసాను. ఆవిడలో ఎలాంటి రియాక్షనూ లేదు. హాయిగా నిద్రపోతోంది.

ఇప్పుడు నిద్రపోయినట్టు నటించి, అర్ధరాత్రి అయిన తర్వాత నిద్రలేచి, నన్నూ నిద్ర లేపి నాతో...

ఛ ఛ.. నా మనసుని ఎంత కంట్రోల్ చేసుకుందామనుకున్నా చేసుకోలేకపోతున్నాను. గాలికి ఆమె పైట ప్రక్కకి తొలగడంతో నల్లని జాకెట్టులోనించి కనిపిస్తున్న ఆమె అందం నాలో మరింత అలజడిని లేపింది. ఆమెని చూస్తున్నకొద్దీ నాలో కోరిక ఎక్కువవసాగింది. అయినా అవసరపడక్కర లేదు. ఇంకా పది గంటల ప్రయాణముంది. ఈలోపల ఏమైనా జరగవచ్చు అనుకుంటూ లైటు ఆర్పేసి, బ్లూకలర్ నైట్ బల్బుని వెలిగించి తలుపుకి తాళం పెట్టాను. ఒక్క నిమిషం నా పరిస్థితి నన్నిరకాటంలో పెట్టింది.

పరిచయం లేని ఒక అందమైన యువతితో చిన్న రూములో, అదీ తలుపులకి తాళం పెట్టి, చల్లని ఏసి కోచ్‌లో మేమిద్దరమే వుండటం నాలో ఒక అందమైన అనుభూతిని కలిగిస్తుంటే నెమ్మదిగా నిద్రలోకి జారుకున్నాను.

రాత్రి టైం రెండవుతుండగా మెలుకువ వచ్చింది. కళ్లు తెరిచి ప్రక్క బెర్తులో వున్న ఆమె వైపు చూసాను. అప్పుడే ఆ భయంకరమైన ఊహ నా మదిలో మెదిలింది. సాధారణంగా ఇళ్లల్లో పడుకునే వాళ్లు అరగంట కొకసారైనా తమ భంగిమను మారుస్తూ వుంటారు. అలాంటిది అరవై మైళ్ల వేగంతో వెళ్లే ట్రయినులో అటూ, ఇటూ కదలకుండా ఒకే పొజిషన్లో ఈమె ఎలా నిద్రపోగలుగుతుంది? పైట తొలగిపోయినా, లోపల చలిచలిగా వున్నా పట్టించుకోకుండా ఎలా వుండగలుగుతుంది?

అంటే...

ఒకవేళ ఈమె నిద్రపోవడానికి ముందు ఏవో మాత్రల్ని మింగింది కదా! అవిగాని నిద్ర మాత్రలు కావుకదా! ఆత్మహత్య చేసుకోవడానికిగానీ ఈ కోచ్‌లోకి ఎక్కలేదు కదా! అందువల్లే గబగబా లెటర్ రాసి పెట్టి ప్రాణాలు తీసుకుందా? అదే అయ్యుంటుంది. లేకపోతే వేగంగా వెళ్తున్న రైలులో లెటర్ రాయవలసిన అవసరం ఏముంది?

ఇప్పుడు నాకా అందమైన శరీరం ప్రాణం లేని శవంలా గోచరించసాగింది. ప్రాణం వుందో లేదో తెలుసుకోవడానికని ముక్కు దగ్గర వేలు పెట్టి చూడా

## నాకేం బాధలేదు

ఊర్మిళ, అంత్రామాలి తరువాత రాంగోపాల్ వర్మ బాగా ఇష్టపడే హీరోయిన్ ఇషా కొప్పికర్ అన్న సంగతి అందరికీ తెలిసిందే. 'మీరు కాకుండా మిగిలిన వారిని హీరోయిన్స్‌గా తీసుకుంటే నీవెందుకు బాధపడతావు?' అని ఇషా అనడిగితే బాగానే స్పందించింది. 'నేనేమీ ఆయన్ని పెళ్ళిచేసుకోలేదు. ఆయన ఎవరినీ హీరోయిన్‌గా తీసుకోవాలనేది ఆయన ఇష్టం. ఆయనం నాకెంతో అభిమానం. ఆయన చిత్రాల్లో నన్ను సెలెక్ట్ చేసుకోవడానికి ఎన్నో కారణాలుండవచ్చు. కొన్ని పాత్రలకి నేను సరిపోనని వేరెవరినో సెలెక్ట్ చేసుకోవచ్చు. అంత మాత్రాన నేను బాధపడి ప్రయోజనం ఏం ఉంది. ఈ అంశాన్ని పెద్దదిగా చేయడంలో మీ ఉద్దేశ్యం ఏమిటి?'అంటూ మళ్లీ మీడియా వారినే తిరిగి ప్రశ్నిస్తోంది ఇషా. తెలివైన అమ్మాయే!



# హలో ఫ్రెండ్

**పైడి లక్ష్మీకాంతరావు**
చదువు:ఇంటర్, వయసు:76సం.లు, హాబీలు:జనరల్ నాలెడ్జ్, అడ్రస్:పైడి లక్ష్మీకాంతరావు, ఇం.నెం:4-12, ఫస్ట్‌రోడ్, జార్జిపేట, అనంతపూర్-515004

**టి.ప్రభాకర్**
చదువు:బి.యస్సీ, వయసు:21సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:టి.ప్రభాకర్, సన్నాఫ్ శ్రీలక్ష్మీనారాయణ, కదిరి, అనంతపురం-515551

**టి.అభిషేక్**
చదువు:బియస్సీ, వయసు:23సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:టి.అభిషేక్, కేరాఫ్ గోపాల్‌రెడ్డి, 5-104, శివనగర్, హెచ్ ఎంటి రోడ్, చింతల్, హైదరాబాద్-500054

**బి.వి.యస్.సత్యనారాయణ**
హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:బి.వి.యస్.సత్యనారాయణ, ప్లాటూన్ నెం:02, ఎస్.కాయ్, 3-టిఆర్‌జి బెటాలియన్, 1-ఇఎంఇ సెంటర్, సికింద్రాబాద్-500087

**వి.శ్రీనివాస్**
చదువు:బియస్సీ, వయసు:23సం.లు, హాబీలు:చదరంగం, అడ్రస్:వి.శ్రీనివాస్, ఇం.నెం:13-77, పలుగుగడ్డ, దోమకొండ-503123

**ఎ.రాము**
వయసు:22సం.లు, హాబీలు:దేశసేవ, అడ్రస్:ఎ.రాము, కానిస్టేబుల్, 162-బిఎన్-బియస్ఎఫ్, డి-కాయ్, 56ఎపిఓ, జమ్ముకాశ్మీర్

**బి.రాజారాం**
చదువు:బిఇ. వయసు:30సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:బి.రాజారాం, ఫ్లాట్‌నెం:302. ఇం.నెం:1-7-159, సాయిక ళ్యాణ్ అపార్ట్‌మెంట్స్, సౌత్ కమలానగర్, ఇసిఐఎల్ పోస్ట్, హైదరాబాద్-500062

**పుట్టా శ్రీనివాసరావు**
చదువు:బికాం, హాబీలు:సంగీతం, అడ్రస్:పుట్టా శ్రీనివాసరావు, సన్నాఫ్ వెంకన్న, కోమటివీధి, లక్కవరపుకోట, విజయనగరం

**సయ్యద్**
చదువు:గ్రాడ్యుయేషన్, వయసు:20సం.లు, హాబీలు:కవితలు రాయడం, అడ్రస్:సయ్యద్, సన్నాఫ్ ఇబ్రహీం, ఇం.నెం:3-10-113, సాములవాడ, భువనగిరి-508116

**ఎం.అరీఫ్**
చదువు:గ్రాడ్యుయేషన్, వయసు:20సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్;ఎం.అరీఫ్, కేరాఫ్ అరీఫ్ ఆయిల్ స్టోర్స్, భువనగిరి-508116

**సోమ దామోదర్**
చదువు:ఇంటర్, వయసు:18సం.లు, హాబీలు:ప్రకృతి ఆరాధన, అడ్రస్:సోమ దామోదర్, సన్నాఫ్ వెంకయ్య, ఆత్మకూర్, గొల్లపల్లి, కరీంనగర్ జిల్లా

**బి.భాస్కర్**
చదువు:బియస్సీ, వయసు:18సం.లు, హాబీలు:కవితలు రాయడం, అడ్రస్:బి.భాస్కర్, సన్నాఫ్ రాజన్న, ఇం.నెం:5-6/27, గోవిందుపల్లి, జగిత్యాల-505327

**ఎస్.శ్రీనివాస్**
చదువు:కంప్యూటర్ ఇంజనీరింగ్, వయసు:23సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:ఎస్.శ్రీనివాస్, సిరిపూర్, మల్లాపూర్-505331

**మహ్మద్ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్**
చదువు:ఐటిఐ, వయసు:25సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:మహ్మద్ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, ఇందిరాకాలనీ, పర్చూరు-523169

**ఎర్రనాగరాజు**
చదువు:బికాం, హాబీలు:క్రికెట్, అడ్రస్:ఎర్ర నాగరాజు, సన్నాఫ్ నర్సయ్య, మల్లాపూర్-505331

**వి.సూర్యప్రకాష్**
చదువు:బియస్సీ, వయసు:32సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:వి.సూర్యప్రకాష్, ఇం.నెం:1-184, రాణీపేట, వెంకటగిరిపోస్ట్, నెల్లూరు-524132

**ఎం.వెంకటస్వామి**
చదువు:బిఏ, వయసు:25సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:ఎం.వెంకటస్వామి, గోనెపల్లి, చిన్నకోడూర్.

లని వున్నా భయం నన్ను వెనక్కి లాగేసింది.

ఒకవేళ ఆమె నేననుకున్నట్టుగా చనిపోయి వుంటే, ఆమెతోపాటు ప్రయాణం చేసిన నన్ను కూడా పోలీసులు పట్టుకుంటారేమో? పేపర్లో ఆమె వివరాలతోపాటు నా పేరు, ఫొటో కూడా వేస్తారేమో? ఇలా పరిపరి విధాలా నా మనసు శంకించసాగింది. ఆమెని చూడ్డానికి భయం వేసి ఇంకో ప్రక్కకి తిరిగి పడుకున్నాను. కంబళిని ముఖం వరకూ కప్పేసుకున్నాను.

మనసు నిండా భయం!

ఎప్పుడు నిద్ర పట్టిందో నాకే తెలవదు.

మెలుకువ వచ్చి చూసేసరికి ట్రయిను రాజమండ్రి స్టేషన్లో వుంది. రాత్రి నన్ను భయపెట్టిన సౌందర్య దేవత గుర్తుకి రాగా ప్రక్క బెర్తుని అసంకల్పితంగా చూసాను.

బెర్తు ఖాళీగా వుంది.

కప్పుకున్న కంబళిని మడత పెడుతూ వుంటే అందులోనించి ఎర్ర కవరొకటి క్రింద పడింది. అది నేను రాత్రి ఆమె దగ్గర చూసాను. చేతులు వణుకుతుంటే కవరుని నెమ్మదిగా చేతుల్లోకి తీసుకుని చించి, దానిలోని ఉత్తరాన్ని చదవడం ప్రారంభించాను.

ప్రియమైన ఎదుటి బెర్తులో వున్న మీకు,

ఒక రాత్రి మీతోపాటు ప్రయాణం చేసిన నేను వ్రాయునది. నా అందం మిమ్మల్ని ఆకర్షించిందని తెలిసినప్పుడు నాకు చాలా గర్వంగానూ, ఆనందంగానూ వుంది. మీరు పుస్తకం చదువుతున్నట్లు నటిస్తూ ఓరకంటితో నన్నే చూస్తుండడం నాకు తెలుసు. నేను మీకు నచ్చినట్లే, మీరు కూడా నాకు చాలా నచ్చారు. మీ అందం కూడా నన్నాకర్షించింది. సాధారణంగా ప్రతి వాళ్లలోనూ కలిగే స్పందనలే మనకీ కలిగాయి. 'పురుషుని ప్రేమ కలయికలో గాఢమవుతుంది. కానీ స్త్రీ ప్రేమ దీర్ఘంగా వుండి నిరీక్షణలో వృద్ధి చెందుతుందని' ఎక్కడో చదివాను.

ఇలాంటి పరిస్థితుల్లో ఇద్దరం కూర్చుని ఫ్రెండ్లీగా మాట్లాడుకోవడం ప్రారంభించామనుకోండి. ఇద్దరం కూడా దగ్గరవడానికి అవకాశముంది. ఇది ఎక్కడికి తీసుకుని వెళ్తుందోనన్న భయం నాలో ఏర్పడింది. నాకు పెళ్లి అయి ఇద్దరు పిల్లలున్నారు. దాదాపు మీ పరిస్థితి కూడా అదేనని ఊహించగలను. ఊరికి వెళ్లి చేరగానే మన కోసం కొన్ని సుఖాలూ, కొన్ని బాధ్యతలూ ఎదురు చూస్తూంటాయి.

రాత్రి మనిద్దరి మధ్య ఏదైనా జరిగివుంటే ఇవాళ దిగేటప్పుడు మనసులో ఒక దిగులు. మళ్లీ మనిద్దరం కలుసుకుంటామో లేదో అన్న విచారం. దీనితో మనతో జీవితాన్ని పంచుకోవడానికి వచ్చిన వాళ్ల మీద చికాకు, వాళ్లకి ద్రోహం చేసామే అన్న భావం! ఇలాంటివన్నీ మన మనసుల్లో ఏర్పడి గుండె బరువెక్కుతుందని తెలుసు. ఇలాంటి సందర్భం రాకూడదనే నిన్న నేను రోజూ వేసుకునే మాత్రలతోపాటు రెండు నిద్రమాత్రల్ని కూడా వేసుకున్నాను. దీనివల్ల రాజమండ్రి స్టేషన్లో దిగబోయే నా చేతిలోనే బరువుంటుంది. నా మనసులో వుండదు. మా ఆయన ముందు నేను, మీ ఆవిడ ముందు మీరు ధైర్యంగా తల ఎత్తుకుని చూడగలం! ఏమంటారు? అవకాశముంటే మళ్లీ కలుద్దాం మిత్రమా! వుంటాను!

సంతకం లేని ఆ వుత్తరం చదివిన తర్వాత నాకు పూర్తిగా జ్ఞానోదయం అయింది. ఆమెను ఎంత నీచంగా ఊహించుకున్నాను. నాలోని నీచత్వానికి అడ్డుకట్ట వేసిన ఆమె సంస్కారానికి మరోమారు మనసులో కృతజ్ఞతలు చెప్పుకున్నాను. ☆